విశాలాంధ్ర నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 05, మే 2023

పట్టణంలో విత్తన దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్: మండలంలోని విత్తన షాపులు తనిఖీ నిమిత్తం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నందికొట్కూరు ఎడిఎ సి. విజయ శేఖర్ పట్టణంలోని విత్తన షాపుల తనిఖీ నిర్వహించి విత్తన అనుమతులకు సంబందించిన పత్రాలు పరిశీలించడం జరిగింది. ఎంఆర్‌పి ధర కంటే ఎక్కువ ధరకు విక్రహించిన, అనుమ తులు లేకుండా విత్తనాలు విక్రహించిన, రైతులకు బిల్లు ఇవ్వకుండా విక్రయించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మండల వ్యవసాయధికారి డి. విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

ముందస్తు తుపాను హెచ్చరికలు

విశాలాంధ్ర - రుద్రవరం : 6 నుండి 9 వరకు మెచా తుఫాను ప్రభావం ఉండడంతో వ్యవసాయ రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి జ్యోతి అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ తుఫాను ప్రభావం ఉన్న కారణంగా మండలం లో అకాల వర్ష ప్రభావం ఉండవచ్చన్న ముందస్తు హెచ్చరికలను దృష్టిలో వుంచుకుని వరి పంట సాగుచేసిన రైతులు తమ పంటలను అధిక వర్షాల వల్ల ముంపునకు గురైనప్పుడు వెంటనే చేపట్టవలసిన పనులను గురించి ఆర్.బి.కే సిబ్బంది చే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వెంటనే సూచనలను మెలకువలను తెలియ చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

టీడీపీలో చేరిక



విశాలాంధ్ర -బనగానపల్లె : పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన బీజేపీ నంద్యాల అధ్యక్షులు ప్రసాద్ తో పాటు నయీమ్, జ్ఞాన ప్రకాష్,శివ, హరి,రాముడు, రాకేష్ ,ప్రదీప్, నాగరాజు, బాలరాజు,మహేంద్ర, ప్రమోద్,మహేష్, శ్రీకాంత్, సాగర్,బాల యేసు,ఓబులేసు, సుబ్రహ్మణ్యం,పుల్లయ్య,అశోక్ , నాగేశ్వరరావు,మరో 50 కుటుంబాలు బీజేపీ ని వీడి టీడీపీ లోకి తీర్థం పుచ్చుకున్నారు. బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు.అనంతరం బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని నియోజకవర్గంలో త్వరలో వైసీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరడానికి చాలామంది ఎదురుచూస్తున్నారని తెలిపారు.

ప్రజా నేతకు కన్నీటి వీడ్కోలు

విశాలాంధ్ర-వెలుగోడు : పట్టణ మాజీ సర్పంచ్ తెలుగు రామాంజనేయులు మృతి పలువురిని కలిచివేసింది. ప్రజా నేతకు భారీ గా ప్రజలు , పలు పార్టీల నాయకులు , ప్రజా సంఘాల నాయకులు కడసారి పార్థివదేహాన్ని దర్శించుకుని కన్నీటి వీడ్కోలు పలికారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి , వెలుగోడు , బోయరేవుల సర్పంచ్ లు జయ పాల్ , పెద్ద స్వామన్న,జాతీయ బి.సి.సంక్షేమ సంఘము రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్ , టిడిపి నాయకులు , వైసీపీ నాయకులు , రైతు సంఘాల నాయకులు , బి.సి.ఎస్సి , ఎస్టీ ,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. అయ్యపురెడ్డి నగర్ లోని మాజీ సర్పంచ్ ఇంటి నుంచి పార్థివ దేహం ప్రధాన వీధుల గుండా శ్మశాన వాటిక వరకు జరిగిన అంతిమ యాత్రలో భారీగా ప్రజలు పాల్గొన్నారు.

అన్నదానం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అహోబిల లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని ప్రతాప్ థియేటర్ ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ తమకు ఉన్నంతలో నిరుపేదలకు, అనాధలకు సహాయం చేయడం వల్ల లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఉంటాయన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జయంతి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.

దగ్ధమైన పంట పరిశీలన

విశాలాంధ్ర -చాగలమర్రి : మండలంలోని గొట్లూరు గ్రామంలో అగ్నిప్రమాదానికి గురై దగ్ధమైన మొక్కజొన్న పంటను వీఆర్వో హసన్, సచివాలయ వ్యవసాయ సహాయకురాలు శైలజ గురువారం పరిశీలించారు. పంట దగ్ధమైన పొలానికి వెళ్లి పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందజేస్తామన్నారు.. అనంతరం రైతులతో పంట ఎంత మేర నష్టపోయిందని అడిగి తెలుసుకున్నారు. నష్టం వివరాలు జిల్లా అధికారులకు నివేదిస్తామని తెలిపారు.

ఆధార్ నమోదు చేయించుకోండి

విశాలాంధ్ర- పగిద్యాల :మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-1లో జరుగుతున్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రత్యేక ఆధార్ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో వెంకటరమణ గురువారం తెలిపారు.. ఈవో ఆర్ డి పుల్లయ్య ప్రత్యేక ఆధార్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఐదు సంవత్సరాలు లోపల గల పిల్లల తల్లిదండ్రులు ఈ ప్రత్యేక ఆధార్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అర్హులందరికీ పని కల్పించాలి

.**విశాలాంధ్ర - పగిద్యాల :**ఉపాధి హామీ పథకం పనులను జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. గురువారం మండల అభివృద్ధి కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పనులపై మేటీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు, గ్రామ ఐక్య సంఘము సభ్యులకు, అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేటీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నిధులు మంజూరైనా నిర్లక్ష్యపు ధోరణిలో అధికారులు

ప్రభుత్వంతో పనిచేయించుకోవాలంటే కోర్టుకెళ్లాలా: సీపీఐ

విశాలాంధ్ర - రుద్రవరం: మండలంలోని పెద్ద కమ్మలూరు గ్రామం నుండి మెట్ట వరకు రోడ్డు వేసేందుకు 70 లక్షలు నిధులు మంజూరైనప్పటికీ అధికారులు మాత్రం నిర్లక్ష్యపు ధోరణిలో వ్యవహరిస్తూ ఇంతవరకు రోడ్డు వేయలేదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్, నాయకులు బాల నరసింహుడు ,వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను అధికారులతో చేయించుకోవాలంటే కోర్టులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడుతుందని అన్నారు. మండలంలోని పెద్ద కంబలూరు గ్రామంలో 1997లో రోడ్డు వేశారు. రోడ్డు పూర్తిగా పాడైపోయి ఎంతోమంది రైతులు బాటసారులు కూలీలు వాహనదారులు ప్రమాదాలకు గురైతున్నారని తెలిపారు. రోడ్డు వేయాలని గత మూడు సంవత్సరాలుగా ఎన్నో సార్లు నిరసనలు, నిరాహార దీక్షల ద్వారా ప్రభుత్వానికి విన్నవించడంతో ఇప్పటికే మూడుసార్లు ప్రభుత్వం రోడ్డుకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత రెండు నెలల క్రితం పెద్ద కమ్మలూరు గ్రామంలో ఎమ్మెల్యేకు రోడ్డు వేయాలని ఒక వినతిపత్రంఇవ్వడం జరిగింది. దీంతో

ఆయన స్పందిస్తూ వారం పది రోజుల్లో రోడ్డు పనులు మొదలు పెట్టాలని అధికారులకు చెప్తామని చెప్పారు.కానీ ఇంతవరకు అధికారులు రోడ్డు పనులు మొదలు పెట్టలేదన్నారు. ప్రజా ప్రయోజనం దృష్ట్యా గ్రామం నుండి మెట్ట వరకు రోడ్డు వేయకుండా నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారుల పైన ఆళ్లగడ్డ కోర్టును ఆశ్రయించి ఫిర్యాదు చేయడం చేశామన్నారు. ఫిర్యాదును స్వీకరించిన న్యాయమూర్తి కేసు నమోదు చేసి సంబంధిత అధికారులకు ఆరవ తేదీన కోర్టులో హాజరు కావాలని నోటీసులు జారీ చేశారని వారు తెలిపారు.

మండ్లెం గ్రామ రైతుల జలదీక్షకు స్పందించిన అధికారులు

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా. మండలంలోని మండ్లెం,తంగడంచ భాస్కరపురం గ్రామాల మధ్యలో ఉన్న మెట్ట భూముల రైతులతో కలిసి గురువారం పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ ఈ ఈ మహబూబ్ బాషా, డి ఈ కేశవరెడ్డి, ఏఈ షబ్బీ ర్ ,టి ఏ సాంబ శివుడు లురైతుల వివరాలు ఆయకట్టు వివరాలు త్వరగా అందిస్తే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు .జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి శ్రీశైలం నీటి మునక గ్రామాలకు కృష్ణ జలాల ద్వారా ప్రత్యేక లిఫ్టు ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని, త్వరగా ఈ గ్రామ రైతాంగానికి సాగునిరు అందించాలని, త్వరలో చీఫ్ ఇంజనీర్ ని కలుస్తామని సిపిఐ జిల్లా నాయకులు రమేష్ బాబు అన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి

న్యాయం జరిగేంత వరకు జలదిక్ష కొనసాగుతుందని వారన్నారు . ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి , ప్రసాద్, అరుణ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.రామాంజనేయులు

విశాలాంధ్ర-డోన్ : 18న జరుగు సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయండి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు అన్నారు.గురువారం డోన్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె. రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడులు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఒక లక్ష ఉద్యోగాలు కూడా ఇచ్చినటువంటి పాపాన పోలేదని వారన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి తల మాణిక్యగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ని ఆదానిలాంటి కార్పొరేట్ శక్తులకు అమ్మడమే నరేంద్ర మోడీ అజెండాగా మార్చుకోవడం చాలా దుర్మార్గమన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర ఉందన్నారు. ఇలాంటి చరిత్ర కలిగిన విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ పరం చేస్తే చూస్తూ ఊరుకోమని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని కూలుస్తామని వారు హెచ్చరించారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాకు సంపూర్ణ మెజార్టీ ఇస్తే ఏ పార్టీ కేంద్రంలో ఉన్న వారి మెడలు వంచి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీలు వెనకబడ్డ ఉత్తరాంధ్ర రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ సాధిస్తానన్న జగన్మోహన్ రెడ్డి నరేంద్ర మోడీకి ఈయన పైన ఉన్నటువంటి కేసులకు భయపడి

నరేంద్ర మోడీ తానా అంటే ఈయన తందానంటూన్నాడన్నారు. అసెంబ్లీలో చేసినటువంటి తీర్మానం ఒకలాగా వామపక్ష పార్టీలు పిలుపునిస్తే మరోకలాగా అక్రమాస్తులు చేయించడం ఏమిటన్నారు. అందుకోసమే ఈ నెల 11 నుండి గ్రామ గ్రామాన తిరిగి ప్రజలను చైతన్యపరిచి పాలకుల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ఈనెల 18వ తేదీన డోన్ పట్టణంలోని పాతబస్టాండ్ లో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే. రాధాకృష్ణ, గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి మోట రాముడు, సీపీఐ మండల కార్యదర్శి ఎస్. పులి శేఖర్, క్రిష్ణగిరి మండల కార్యదర్శి ఖలీల్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కే ప్రభాకర్లు పాల్గొన్నారు.

ఆలయ సమీపంలో బయటపడ్డ గుహ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని కోరుమానుపల్లి గ్రామ సమీపంలో వెలిసిన ప్రముఖ శ్రీ గుండం ఆంజనేయ స్వామి సమీపంలో గురువారం పొడవాటి గుహ బయటపడ్డది. ఆంజనేయ స్వామి ఆలయ పూజారి సమీపంలోని కొండల్లోకి వెళ్ళగా అక్కడ గుహలాంటి ఆనవాలు కనపడ్డాయి. దీంతో ఆయన గ్రామస్తులకు తెలియజేయడంతో వారు అక్కడికి చేరుకుని బండరాలను తొలగించగా గుహ బయల్పడింది. దాదాపు కిలోమీటర్ మేర గుహ ఉన్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నంద్యాల: ప్రభుత్వాసుపత్రిలోని సమస్యలను పరిష్కరించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజినికి ఎఐఎస్ఎఫ్, వైఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగరాముడు, ధనుంజయుడులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సమస్యలున్నాయని, డాక్టర్ల కొరత, ఉన్న డాక్టర్లు సక్రమంగా విధులకు హాజరు కాకుండా, అటెండెన్స్ వేసుకొని వెళు న్నారని, నర్సుల కొరత ఉందని, వైద్యం కోసం వచ్చిన పేద ప్రజలతో డాక్టర్లు, నర్సులు అసభ్యకరంగా మాట్లాడుతున్నారని పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షలా మారుతుందన్నారు. గర్భిణీ స్త్రీలకు కూడా సరైన వైద్యం అందించడం లేదని సమయానికి డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని, ప్రతి డాక్టర్ కూడా ప్రైవేట్ క్లినిక్ లు నెలకొల్పుకొని వారి క్లినిక్ లకే సమయం కేటాయిస్తున్నారు తప్ప లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగానికి ఏమాత్రం న్యాయం చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

కంపుకొడుతున్న పంట కాలువలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోని భూమానగర్ కాలనీలో చెరువు పంట కాలువలు మురికి కాలువగా మారిపోయింది. స్థానిక కాలనీ వెనుకభాగాన ఉన్న కాలువలో కాలనీలోని మురికి నీరు చేరి అలాగే నిలిచిపోయి దోమలు అధికమై కంపుకొడుతుంద కాలనీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో విషజ్వరాలు రాకముందే అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఫించన్ పంపిణీకి తప్పని తిప్పలు

విశాలాంధ్ర - వెలుగోడు : వాలింటీర్లకు పింఛను పంపిణీలో కొన్ని ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతి నెల ఒకటో తేదీ పింఛను పంపిణీ చేసేందుకు ఇళ్ల వద్దకు వెళితే కొందరు అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉంటున్నారు. వేల్పనూరు గ్రామ వాలింటిర్ లక్ష్మీదేవి , జ్యోతి లకు గురువారం ఈ సమస్య ఎదురైనది. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఎసన్నకు లక్ష్మీ దేవి , కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పింఛను దారుడు రంగ స్వామికి జ్యోతి అక్కడికే వెళ్లి పంపిణీ చేయడం జరిగింది.

వేలంపాటల్లో పెరిగిన ఆదాయం

విశాలాంధ్ర-చాగలమర్రి: మండలంలోని చింతలచెరువు గ్రామంలోని దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల భూముల వేలం పాటలు ఈవో సాయిజయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన 9.90 ఎకరాలకు గత సంవత్సరం రూ. 85.5వేలకు పాట జరగగా ప్రస్తుతం రూ.1.24లక్షలకు వేలం పాట జరిగింది. ఈశ్వర స్వామి దేవాలయం 12.75 ఎకరాలకు గతేడాది రూ. 54 వేలకు వేలం పాట జరగగా, ప్రస్తుతం రూ.67వేలకు వేలం జరిగింది. భైరవస్వామి దేవాలయానికి చెందిన 4.95ఎకరాలకు గాను గతేడాది రూ. 14.5 వేలకు వేలం జరగగా, ప్రస్తుతం రూ. 15 వేలకు వేలం పాట జరిగింది. గత సంవత్సరం కంటే ఇప్పుడు జరిగిన కౌలు వేలంపాటలో రూ 51వేల రూపాయల ఆదాయం పెరిగినట్లు ఈఓ తెలిపారు.కార్యక్రమంలో ఆత్మకూరు ఈవో కార్తిక్, గ్రామ పెద్దలు నరసింహా రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,హనుమంతరెడ్డి, వేణుగోపాల్, రామనాథ్ రెడ్డి,నారాయణరెడ్డి, చెన్నకేశవరెడ్డి , సుమన్,దేవాదాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల నిర్మాణ పనులు 90 శాతం పనులు పూర్తయ్యాయి

150 ఎంబీబీఎస్ సీట్లు మంజూరు

మంత్రి విడదల రజిని

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ప్రజల చిరకాల వాంఛ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు 90 శాతం మేర పూర్తయ్యాయని,ఈ విద్యా సంవత్సరం 150 మంది ఎంబిబిఎస్ విద్యార్థులు విద్యనభ్యసించేలా జాతీయ వైద్య విద్యా మండలి అనుమతులు మంజూరు చేసిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. గురువారం నూతన మెడికల్ కళాశాల నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, ఏపీఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ మెడికల్ కళాశాల నిర్మాణానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా చేధించి నిర్మాణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది 17 మెడికల్ కళాశాలల నిర్మాణ పనుల్లో ఐదు మెడికల్ కళాశాలలను ప్రాధాన్యతగా తీసుకొని పనులు ప్రారంభించామన్నారు. ఇందులో విజయనగరం, నంద్యాల, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం కాలేజీలలో ఈ ఏడాది ఆగస్టు నుండి మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ విద్యార్థులు విద్యనభ్యసించేలా తీర్చిదిద్దుతున్నట్లు, ఇప్పటికే మూడు కాలేజీలకు జాతీయ వైద్య విధాన మండలి అనుమతులు వచ్చాయన్నారు. ఈ ఏడాది 750 ఎంబిబిఎస్ సీట్లు రాష్ట్రానికి వస్తాయని మంత్రి వివరించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణలో

భాగంగా కొత్త జిల్లాల ఏర్పాటులో జిల్లాకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన మెడికల్ కళాశాల నిర్మాణం పనులు పూర్తి చేస్తున్నామన్నారు. ఎన్ని రాజకీయ ఒత్తిళ్లు అడ్డం వచ్చినా సిఎం ప్రత్యేక చొరవ తీసుకొని కళాశాల నిర్మాణానికి విశేష కృషి చేశారని మంత్రి తెలిపారు. నూతన ఒరవడలతో ప్రజలకు అనన్య రీతిలో అనుకూలమైన పరిపాలన అందిస్తున్న సిఎం జగన్ ఆలోచన విధానాన్ని గమనించాలని మంత్రి సూచించారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ప్రాంతీయ శిక్షణ కేంద్ర పరిధిలోని 50 ఎకరాల్లో 475 కోట్ల కోట్ల రూపాయలతో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు వేగంగా పూర్తవుతున్నాయన్నారు. ప్రజల అత్యవసర వైద్య సేవలకు సంబంధించిన పనులకు కోర్టు కూడా అనుకూలమైన తీర్పునిచ్చిందన్నారు. అంతకు ముందు రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి మెడికల్ కళాశాల నిర్మాణ స్ట్రక్చర్ల చాయ చిత్ర ప్రదర్శనను తిలకించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ స్వర్ణలత, ఆస్పత్రి పర్యవేక్షకులు వరప్రసాద్, డిసిహెచ్ఎస్ జఫ్ఫురుల్లా, డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

పారుమంచాల గ్రామాభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : మండలం లోని పారుమంచాల గ్రామ సచివాలయంలో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ,రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం మరియు పంచాయతీ కార్యదర్శి పార్థసారథి నీ పూలమాలతో ,శాలువలతో ఎం కర్ణ, టి రసూల్ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం సర్పంచ్ గా లేని రోజుల్లో 2004 సంవత్సరం లో వరదలు వచ్చి గ్రామాల లో కి నీరు వచ్చిన సందర్భంలో జూపాడు బంగ్లా మండల కేంద్రంలో తన సొంత ఖర్చులతో ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారని మరియు కరోనా కష్టకాలంలో నందికొట్కూరు నియోజకవర్గంలో తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ గ్రామంలోప్రాథమిక పాఠశాలకు 25 సెంట్లు స్థలాన్ని స్కూలుకు ఇచ్చారని వారు తెలిపారు. పెద్దలహయాంలో హై స్కూల్ మరియు హాస్పిటల్ కు వారి యొక్క భూములను అతి తక్కువ గా ప్రభుత్వానికి ఇచ్చారని వారు తెలిపారు .గత నెలలో బంగ్లా మండల

కార్యాలయంలో ప్రభుత్వ ఉన్నత అధికారుల చేతులమీదుగా ఏకముగా ఏడు అవార్డులు సొంతం చేసుకున్నాడని అందులో భాగంగా గురువారం గ్రామ సచివాలయంలో సర్పంచ్ మాధవరం ప్రకాశం మరియు గ్రామ కార్యదర్శి పార్థసారథి కి సన్మాన కార్యక్రమం నిర్వహించామని వారు తెలిపారు. అనంతరం సర్పంచ్ ప్రకాశం మాట్లాడుతూ పారుమంచాల గ్రామానికి 7 అవార్డులు రావడం చాలా సంతోషమని నాకు ఈ అవార్డులు రావడానికి సచివాలయ అధికారులు గ్రామ వాలంటీర్స్ మరియు గ్రామ ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి చేయడానికి ముందుకు పోతానని ,గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అని ఆయన అన్నారు. .ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు నాగన్న, చిన్నబాబు , పెద్దన్న, దుబాయ్ బాబు, రామచంద్రుడు ,రమేష్, రాజు, స్వాములు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆరోగ్య శాఖ మంత్రికి ఐఎంఏ వినతి

విశాలాంధ్ర - నంద్యాల :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని నంద్యాల పర్యటన సందర్భంగా గురువారం ఐఎంఏ రాష్ట్ర శాఖ తరపున నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డితో కలిసి ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్

రవికృష్ణ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వినతి పత్రంలో ఉన్న అంశాలన్నీ రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శితో చర్చించి సమస్యలు పరిష్కరించడానికి తగు నిర్ణయాలు తీసుకుంటామని, ఐఎంఏ తెలిపిన అంశాలను అవసరమైతే సిఎం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. వినతి పత్రంలోని అంశాలను డాక్టర్ రవికృష్ణ మంత్రికి వివరించారు. ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ఏక గవాక్ష విధానంలో ఏర్పాటు చేయాలని,15 మీటర్ల లోపు భవనాల ఆసుపత్రులకు, జాతీయ భవన నిబంధనలకు అనుగుణంగా అగ్నిమాపక నిరభ్యంతర పత్రం లేకుండా ఆసుపత్రిల రిజిస్ట్రేషన్ చేయాలని, ఒక్క స్పెషాలిటీతో ఉన్న 20 పడకల ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకోవాలని తదితర అంశాలను వివరించారు. ఈ సందర్భంగా నంద్యాల ఐఎంఏ వైద్యులు మంత్రిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రాకేష్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ పనిల్,వర్కింగ్ కమిటీ రాష్ట్ర సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ షబ్నం తదితరులు పాల్గొన్నారు.

ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర - చాగలమర్రి :జిల్లాలోని కస్తూర్బా గురుకుల కళాశాలల్లో చదువుతూ ఉత్తీర్ణత కాని విద్యార్థినులకు ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి అనురాధ తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని కస్తూర్బాలో నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 426 మంది ఇంటరు ఫైయిల్ అయిన విద్యార్థినుల కోసం చాగలమర్రి, వెలుగోడు, నంద్యాల, బనగానపల్లె, సంజాముల, గడివేముల కస్తూర్బా పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారన్నారు .చాగలమర్రి కస్తూర్బాలో ఆళ్లగడ్డ, చాగలమర్రి, శిరువెళ్ల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ కస్తూర్బా పాఠశాలలకు చెందిన 48మందికి శిక్షణా తరగతులు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం స్థానిక కస్తూర్బా పాఠశాలలో వివాదస్పదమైన ప్రహరీ గోడ స్థల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో అనురాధ, పీఆర్ ఏఈ కొండారెడ్డి, ఇన్చార్జ్ ఎస్వో హబిబున్నీసా, సీఆర్పీ కొండయ్య, అమీర్ ఖాన్,హుసేన్ లు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కాశీభట్ల మల్లికార్జున శాస్త్రి ఇంటి ఆవరణంలో జగద్గురు ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. పుష్పగిరి పీఠాధిపతి వీర శంకర భారతి స్వామి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. యోగి శ్రీ కాశీభట్ల మల్లికార్జున ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి లు ఈ కార్యక్రమంలో పాల్గొని పీఠాధిపతి ఆశీర్వాదాలు పొందారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేద పండితులు దక్షిణామూర్తి, అర్చకులు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గోపవరం నరసింహారెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలకు ఊత మిస్తున్న అధికారులు

విశాలాంధ్ర- వెలుగోడు :పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ ఆక్రమణలు చేస్తున్నా , అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.ఇంకా అక్రమణలకు ఉతమిస్తున్నట్లుగా పలు సంఘటనల వల్ల అర్థంఅవుతుంది. గాంధీనగర్ లో గ్రంధాలయం కాంపౌండ్ గోడ చివరి భాగంలో బంకు ఏర్పాటు చేశారు.దానికి గ్రామ పంచాయతీ అధికారులు నోటీస్ కూడా ఇచ్చారు. గడప

గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు.తొలిగించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.కానీ కొన్ని నెలలు గడిచినా ఆ సమస్య పరిష్కారం కాలేదు. ఇపుడు ద్వారకా నగర్ నందు వేంపెంట రస్తా లో ఎల్లయ్య ఇంటి వద్ద రహదారిపై ఒక వ్యక్తి బంకు ఏర్పాటు చేస్తున్నాడని సోమ వారం కార్యదర్శి కి వినతిపత్రం ఇచ్చారు. బుధవారం రహదారిపై అడ్డుగా బంకు ఏర్పాటు చేశారు. దీన్ని బట్టి అధికారుల చర్యలు శూన్యమని , అక్రమణలకు వారే ఉతమిస్తున్నట్లుగా కనబడుతోంది అని స్పష్టంగా అర్థమవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 05, మే 2023

సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర- గూడూరు: పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ కోడుమూరు యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ను కలిసి వినతి పత్రం అందజేసిన కర్నూలు పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి మన్నన్ భాష. గూడూరు ప్రభుత్వ వైద్యశాలను 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని, స్థానిక బుడగలవాని చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా మార్చాలని, కుమ్మరి కుంటల వద్ద ఉన్న ముస్లింల స్మశాన వాటికకు కాంపౌండ్ కూడా ఏర్పాటు చేయాలని, కర్నూలు రహదారి నుండి ఎమ్మిగనూరు రహదారి వెడల్పు చేసి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని, గూడూరు కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న మసీదు వద్ద షాదికాలను నిర్మించాలని,గూడూరు నుండి చనుగండ్ల మీదుగా కోడుమూరు వరకు పది కిలోమీటర్ల వరకు అధ్వానంగా ఉన్న రహదారిని బాగు చేయాలంటూ వినతి పత్రాన్ని నారా లోకేష్ కు అందజేశారు. గతంలో కూడా నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో కూడా వినతిపత్రాన్ని అందజేసినట్లుగా తెలిపారు. నారా లోకేష్ మాట్లాడుతూ రాబోవు టీడీపీ ప్రభుత్వంలో తప్పక అన్ని సమస్యలు పరిష్కరిస్తానని ఆయనకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక నేతలు ఖలీల్ షేక్షావలి వలి కృష్ణ భాషా గిడ్డయ్య మరియు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ఆరోగ్య భరోసా కల్పించాలన్నదే సీఎం ఉద్దేశ్యం

రూ.3820 కోట్లతో నాడు నేడు కింద ఆస్పత్రుల అభివృద్ధి

రూ.8500 కోట్ల ఖర్చుతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణం

రాష్ట్రంలో 49 వేల మందికి పైగా వైద్య సిబ్బంది నియామకం

వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని

విశాలాంధ్ర బ్యూరో కర్నూలు: రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క పేదవాడికి ఆరోగ్య భరోసా కల్పించాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశ్యమని, అందులో భాగంగానే పట్టణ స్థాయి నుంచి గ్రామీణ స్థాయి వరకు మెరుగైన వైద్య సేవలందించే దిశగా ప్రభుత్వం పూర్తిస్థాయి దృష్టి పెట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని పేర్కొన్నారు..గురువారం కర్నూలు సర్వజన ఆస్పత్రి లో డయాగ్నొస్టిక్ బ్లాక్ కర్నూలు మెడికల్ కాలేజీ మహిళ పీజీ హాస్టల్ భవన నిర్మాణాల ప్రారంభోత్సవం, ప్రొఫెసర్లు, వివిధ విభాగాల అధిపతుల తో సమావేశం అనంతరం మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కర్నూలు మెడికల్ హాస్పిటల్ లో రూ. 12.90 కోట్లతో దయాగ్నస్టిక్ బ్లాక్ ప్రారంభించామని, మూడు నెలల లోపల దయాగ్నస్టిక్ బ్లాక్లో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే నాడు నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను మార్చడం జరుగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 3820 కోట్లతో నాడు నేడు కింద ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నామన్నారు.. ఇందులో భాగంగానే కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని రూ. 500 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు రూ. 8500 కోట్లను ఖర్చు చేయడం జరుగుతోందన్నారు. పేదవాడికి పూర్తి స్థాయిలో అండగా ఉండేందుకు ప్రభుత్వ సర్వ జన ఆస్పత్రులతో పాటు వైయస్సార్ హెల్త్ క్లినిక్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్ లు, అభివృద్ధి చేస్తున్నామని, మునుపెన్నడూ లేని విధంగా జీరో వేకెన్సి పాలసీ తో ముందుకు వెళ్తూ, 49 వేలకు పైగా వైద్య, ఆరోగ్య రంగంలో నియామకాలు చేపట్టడం జరిగిందని మంత్రి తెలిపారు..ఆస్పత్రుల్లో ఎక్కడా వైద్య సిబ్బంది కొరత ఉండకూడదని ముఖ్యమంత్రి ఈ దిశగా చర్యలు చేపట్టారని మంత్రి పేర్కొన్నారు.. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇప్పటివరకు 98 లక్షల మందికి వైద్య సేవలు అందించడం జరిగిందని, ఆరోగ్యశ్రీ కింద 3255 ప్రొసీజర్స్ తో పేద వాడికి ఆరోగ్య భరోసా కల్పిస్తున్నామని మంత్రి వివరించారు.

సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-దేవనకొండ : సచివాలయలలో సిబ్బందికి సమయ పాలన లేకుండా పోతుందని బీసీసంఘం నాయకులు దస్తగిరినాయుడు అన్నారు.మండల పరిధిలోని కుంకనూరు గ్రామ సచివాలయంలో గురువారం సిబ్బంది ఏవ్వరు లేకుండా పోయారన్నారు. ప్రభుత్వం ఫెస్‌రిడింగ్ ,థంబ్ సిస్టమ్ లాంటివి ఏర్పాటు చేసిన కుడా సమయాపాలన లేకుండా పోతుందని ,వివరాలు అడిగితే వివిధ పనుల నిమిత్తం వెళ్లామంటూ ప్రజలపై తమ ప్రతాపాన్ని చుపడం జరుగుతుందన్నారు.సచివాలయాలలో సిబ్బంది అడిందేఆట పాడిందే పాట అన్నట్లుగా తయారైందని అవేదన వ్యక్తం చేశాడు. గ్రామస్తులను ఎందుకురాలేదో కనుకుంటే తమ కార్యాలయం లోని సిబ్బంది వివాహా వేడుకులకు అందరు వెళ్లినట్లు చుట్టు పక్కల ప్రజలు తెలిపారన్నారు.పై అధికారులు సమయపాలన పాటించని సిబ్బంది చర్యలు తీసుకోని ప్రజలకు అందుబాటులో ఉండేలా చుడాలన్నారు.

నూతన గృహం ప్రారంభం

విశాలాంధ్ర- పత్తికొండ: పట్టణంలోని దిద్ది చేను కొట్టాల కాలనీలో నిర్మించిన నూతన గృహాన్ని గురువారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య చేతుల మీదుగా గురువారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటం చేపట్టి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం జరిగిందని, పేదలకు పంచిన ఇళ్ల స్థలాలలో జోహా రాపురం కాశీ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అధికారులు దిద్ది చేను కొట్టాల కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, తిమ్మయ్య, నాయకులు నరసింహులు,నాగిరెడ్డి పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి

విశాలాంధ్ర -హొళగుంద :నందికొట్కూరు వయా కర్నూల్ ,పత్తికొండ ,హొళగుందకు గత 40 ఏళ్ల నుండి బస్సు సర్వీసు నడిచింది అని అయితే అధికారులు బస్సులు రద్దు చేయడం వల్ల ప్రజలు భక్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వైకాపా సీనియర్ నాయకుడు సిందవాళం హనుమప్ప సర్పంచ్ డిఎస్ ఎస్ ఏసానుల ఎంపీటీసీ శివన్న గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డి మరి బసప్ప నాగ వీరప్ప రంగన్న చక్రపాణి జబ్బార్ కర్నూల్ రీజినల్ మేనేజర్ రామం దృష్టికి తీసుకువెళ్లారు .గురువారం కర్నూల్ రీజినల్ మేనేజర్ రామం, ఆదోని డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ, హొళగుందకు వచ్చిన సందర్భంగా వైకాపా నాయకులు గ్రామ పెద్దలు ఎంపీటీసీలు సర్పంచులు, కొత్త బస్సు నడపాలంటూ వినతి పత్రాన్ని అందచేశారు. రీజనల్ మేనేజర్ రామం మాట్లాడుతూ ఇప్పటికీ పత్తికొండ నుండి మధ్యాహ్నం పూట అల్ట్రా వెలుగు బస్సు నడుపుతున్నామని అలాగే అదనంగా నైట్ హాల్ట్ బస్సు నడపడానికి కడప ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దృష్టికి తీసుకువెళ్లి బస్సు నడపడానికి చర్యలు తీసుకుంటానన్నారు .కొత్త బస్సులు ప్రజలు సద్విని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు .

8న ఉచితంగా కరాటే శిక్షణ

విశాలాంధ్ర - కర్నూలు : ఏఐవైఎఫ్ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో విద్యార్థులకు మే 8 నుండి జూన్ 8 వరకు ఉచిత కరాటే శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు బాబయ్య, బిసన్నలు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వేసవికాలం సెలవుల్లో విద్యార్థిని విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడమే కాకుండా ఆత్మరక్షణకు శారీరక దృఢత్వానికి మానసిక వికాసానికి కరాటే ఎంతో ఉపయోగపడు తుందని తెలిపారు. ముఖ్యంగా నేడు సమాజంలో విద్యార్థుల పైన జరుగుతున్న ఆగడాలను అరికట్టడానికి విద్యార్థినిలకు సెల్ఫ్ డిఫెన్స్ చాలా అవసరమని కావున ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నెల రోజులపాటు అనుభవమున్న కరాటే మాస్టర్లతో మే 8 నుండి జూన్ 8 వరకు స్థానిక సిఆర్ భవన్ ప్రతిరోజు సాయంత్రం 5గం నుండి 6 గంలి వరకు నందు కరాటే శిక్షణ ఇవ్వడంతో పాటు నెల రోజుల తర్వాత వారికి కరాటే సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరుగుతా ఉందన్నారు. ఈ అవకాశాన్ని అశక్తి ఉన్న వారు ఉపయోగించుకోవాలని వారు కోరారు

సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- పెద్దకడబూరు :జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పెద్దకడబూరులోని స్థానిక గ్రంథాలయంలో 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల పిల్లలకు ఈ నెల 8 నుంచి జూన్ 16 వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని గ్రంథాలయ అధికారిణి ఆశాజ్యోతి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు పుస్తక పఠనం, 1.10 గంటల నుంచి 11 గంటల వరకు కథ చెప్పండి కార్యక్రమం, 11 గంటల నుంచి 12 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, పెయింటింగ్, సంగీతం, నాట్యం, ప్రసంగాలపై శిక్షణ, చెస్, క్యారమ్స్, మ్యూజికల్ చైర్స్ మొదలగునవి ఉంటాయన్నారు. పై కార్యక్రమంలో పాల్గొనుటకు ఔత్సాహికులు, ఉత్సాహవంతులైన రిసోర్స్ పర్సన్స్ ను ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి కలిగిన తమ పేర్లను బ్రాంచి లైబ్రరి పెద్దకడబూరు నందు నమోదు చేసుకోవాలని కోరారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రభుత్వం వైద్యశాలలో అన్యాయంగా తొలగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప, సీనియర్ నాయకులు మనోహర్‌మాణిక్యం,తో పాటు బాధితులు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనికి వినతిపత్రం అందచేశారు. కార్మికులు గత ఏడాది నుండి వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నా అధికారులు కనికరించలేదని, కర్నూలుకు వచ్చిన సమయంలో తమ దృష్టికి తీసుకురావడంతోపాటు ఆర్థికశాఖ మంత్రి బుగ్గన, కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాంతోపాటు ప్రజాప్రతినిధులకు తెలియచేసి నా ఏమాత్రం ఫలితం లేకుండా పోయిందని మంత్రి దృష్టికి తీసుకుపోయారు. దీంతో స్పందించిన మంత్రి విడదల రజని ఆర్థికశాఖ మంత్రి బుగ్గనతో మాట్లాడి సమస్య పరిష్కారాం చేస్తామని 82 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పింస్తామని హామీ ఇ ఇచ్చారు.

గూడూరు పట్టణంలో తాగునీటి కటకట

విశాలాంధ్ర -గూడూరు : పట్టణంలోని పడమర బీసీ కాలనీలో 18, 19 వార్డులకు చెందిన ప్రజలు త్రాగునీటి కష్టాలతో ఇబ్బందులు పడుతున్నారు. గత 20 రోజులుగా త్రాగునీటి కష్టాలతో ప్రజల అవస్థలు పడుతూ చేసేదేమి లేక టాంకర్ల ద్వారా మంచి నీటిని కొని వినియోగించుకుంటున్నారు. గూడూరు గ్రామపంచాయతీని నగర పంచాయతీగా మార్చి అధిక పన్నులు అధిక టాక్స్ లు వసూలు చేస్తూ ప్రజలను దోచుకుంటున్నారే తప్ప ప్రజల కష్టాల ను ఏ మాత్రం పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. నంద్యాల వాటర్ స్కీం ద్వారా గూడూరు పట్టణానికి త్రాగునీటిని అధికారులు సరఫరా చేస్తున్నారు. సంవత్సరాలుగా నంద్యాల వాటర్ స్కీంకు చెల్లించాల్సిన బకాయిలను అధికారులు చెల్లించడం లేదంటూ స్కీం సిబ్బంది తరచూ నీటి సరఫరాను నిలిపివేయడం, నీటి సరఫరా పైప్ లైన్లు తరచూ పగిలిపోవడం వంటి కారణాలతో నీటి సరఫరాకు ఎల్లప్పుడూ అభ్యంతరం ఏర్పడుతోంది. నగర పంచాయతీ అధికారులు ప్రజలపై పన్నుల వసూలులో పెట్టిన శ్రద్ధ త్రాగునీటి సరఫరా పై చూపడం లేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పడమర బీసీ కాలనీకి చెందిన షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ 20 రోజులుగా త్రాగునీటి సమస్యతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు టీడీపీ కట్టుబడి ఉంది

విశాలాంధ్ర కర్నూలు లీగల్ :కర్నూలులో హైకోర్టు బేంచ్ ఏర్పాటుకే టీడీపీ కట్టుబడి ఉందని యువనేత నారాలోకేషన్ అన్నారు. గురువారం యువగలం యాత్ర లో భాగంగా కర్నూలు జిల్లా బస్తిపాడు గ్రామంలో నారాలోకేషన్ పాదయాత్ర నిర్వహించారు.. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం ఏపీ హైకోర్టును అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న వెనకబడిన ప్రాంతమైన కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ నేపథ్యంలో స్పందించిన నారా లోకేష్ న్యాయవాదులతో మాట్లాడుతూ హైకోర్టు బెంచి కర్నూల్ ఏర్పాటు కు కట్టుబడి ఉన్నామని ఎటువంటి అభ్యంతరం లేదని అందుకు తెలుగుదేశం పార్టీ సుముఖంగా ఉందని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యక్షులు నాగభూషణం నాయుడు చక్రపాణి షాబుద్దీన్ రాష్ట్ర న్యాయవాదుల సంఘం సభ్యులు రవి గువెరా ,రంగా రవికుమార్ హరినాథ్ చౌదరి లీగల్ సెల్ న్యాయవాదులు చంద్రశేఖర్ ,నాగముని, లీగల్ కరస్పాండెంట్ బద్దలలక్ష్మీనారాయణ , సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు

విశాలాంధ్ర - సి.బెళగల్ :ఈ ఖరీఫ్ సీజన్లో మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఎరువులు ముందస్తుగానే ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఉద్యాన శాఖ అధికారి ఎం మదనమోహన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బూరాన్ దొడ్డి మరియు బ్రాహ్మణ దొడ్డి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ తో కలిసి ఉద్యాన శాఖ అధికారి యం మదన్మోహన్ తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతుల కోసం ఎరువులను ముందస్తుగానే అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. వర్షాలు ముందస్తుగా కురవడం వలన రైతులు ముందుగానే తమ పొలాలను సాగు చేయడంతో ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందని కావున ప్రతి ఒక్క రైతు సోదరులు మీ గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన ఎరువులను వినియోగించుకోవాలని రైతులకు తెలియజేశారు. మండలంలో రైతులు కొత్తగా పట్టాదారు పాసు బుక్కులు పొందిన రైతులు మరియు ఎవరైనా చనిపోయిన వ్యక్తులకు సంబంధించి వారి కుటుంబ సభ్యులు రైతు భరోసా కొరకు ఈనెల 5వ తేదీ లోపు రైతు భరోసా కేంద్రాల్లో వారి పేర్లు నమోదు చేసుకున్నట్లయితే ఈ నెలాఖరున ముఖ్యమంత్రి రైతు భరోసా మొత్తం వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రైతు భరోసా కేంద్రాల వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముందు టికెట్ తెచ్చుకో... ఆ తరువాత పోటీ చేయి

ఎమ్మెల్యే ఎర్రకోటపై మాజీ ఎమ్మెల్యే బీవీ ఫైర్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : ముందు టిక్కెట్ తెచ్చుకో ఆ తరువాత పోటీచేద్దువుగాని అంటూ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గురువారం బీవీ పాత్రికేయుల సమావేశం మాట్లాడుతూ ఇటీవల జాతీయ టీడీపీ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఎమ్మిగనూరు విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక శాసన సభ్యులు చెన్నకేశవ రెడ్డిపై తమ యువనేత నారా లోకేష్ చేసిన వాఖ్యలపై పత్రికా సమావేశం నిర్వహించి లోకేష్ దమ్ముంటే తనపై పోటీ చేసి గెలవాలని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని పేర్కొన్నారు. చెన్నకేశవ రెడ్డి పై పోటీ చేయడానికి జయనాగేశ్వర రెడ్డి అయిన నేను చాలని లోకేష్ బాబు పోటీ చేసే అంత స్థాయి చెన్నాకేశవరెడ్డికి లేదని గుర్తు చేశారు. ఇటీవల నారా లోకేష్ శాసన సభ్యులు చెన్నకేశవ రెడ్డి పై చేసిన అవినీతి ఆరోపణలు నిజం కాదా అని సూటిగా ప్రశ్నించారు. కడిమెట్ల పంచాయితిలో దేవాలయం భూములు కొన్ని సంవత్సరాలుగా ఎవరి ఆధీనంలో ఉన్నాయని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నది ఎవరు ? భూ కబ్జాలు చేస్తున్నది ఎవరు ? ఎస్ ఎస్ ట్యాంక్ స్థలంలో వేంచర్ ఎవరి సహాకారంతో వేశారు ? ముగతి గ్రామంలో ప్రభుత్వ సొసైటీ భూమిని కబ్జా చేసుకోవాలని చూసినది ఎవరు ప్రశ్నించారు.నాగలదిన్నె గ్రామంలో స్మశాన వాటికను ఎవరి అండతో కబ్జా చేశారు ? కడిమెట్ల పంచాయితిలోని ఇండోమెంట్ పరిధిలోని రాళ్ళ గుట్ట భూమిలో గ్రావెల్ తవ్వి సొమ్ము చేసుకున్నది ఎవరు ? అసలు ఇండోమెంట్ భూమిలో గ్రావెల్ త్రవ్వుకునే పర్మిషన్ ఎవరు ఇచ్చారు ? ఎలా ఇచ్చారు ? ఇలా చెప్పుకుంటు పోతే ఎన్నో ఉన్నాయని మండిపడ్డారు. వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పాలన మరచి ఈరోజు వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. చెన్నకేశవ రెడ్డి పై నారా లోకేష్ చేసిన భూ ఆరోపణలు నిజం కాకపోతే సాక్షాధారాలతో నిరూపించాలని పత్రికా ముఖంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పలు అవివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు: ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రూ. 12.90 కోట్లతో నిర్మించిన దయాగ్నస్టిక్ బ్లాక్ ను మరియు మెడికల్ కాలేజ్ లో రూ. 4.50 కోట్లతో నిర్మించిన మహిళా పి.జి.హాస్టల్ భవనాలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తో కలసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ప్రారంభించారు.గురువారం ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రిలో పలు అభివృద్ధి పనులను వారు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసనసభ్యులు హఫీజ్ ఖాన్, ఏపీఎంఎస్ఐడిసి ఎండి డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, ఏడిఎంఈ సత్య వరప్రసాద్,ఏపీఎంఎస్ఐడిసి ఎస్ఈ కృష్ణారెడ్డి, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.నరేంద్ర నాథ్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సుధాకర్, %ఐవీడిఎనూ% డాక్టర్. రామ గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన న్యూ డయోగ్నస్టిక్ బ్లాక్ నందు అల్ట్రా సౌండ్ గామ 3 రూములు, ఎక్సే కు సంబంధించినవి, రేడియాలజీ హెచ్ ఓ డి లకు సంబంధించిన రూములు, సిటీ స్కానింగ్ సంబంధించిన రూములు, స్టాఫ్ రూములు, డే కేర్ వార్డులు, స్పెషల్ ల్యాబ్ లు తదితర నూతనంగా నిర్మించబడిన రూములను పరిశీలిస్తూ అందుకు సంబంధించిన వివరాలను వైద్య అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ బ్లాక్ ను సరైన రీతిలో మైన్టెన్ చేసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు.మెడికల్ కాలేజ్ లో రూ. 4.50 కోట్లతో నిర్మించిన మహిళా పి.జి.హాస్టల్ భవనము నందు అన్ని వసతులతో కూడిన 32 రూములను, డైనింగ్ హాల్ ను కిచెన్ రూమ్ ను, కామన్ హాల్ ను విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం నూతన భవనాన్ని మంత్రులు పరిశీలించారు.ఏపీఎంఎస్ఐడిసి ఈఈ రాజగోపాల్ రెడ్డి, కర్నూల్ మెడికల్ కాలేజ్ ఏడి అనిల్ కుమార్ రెడ్డి,డిఐఓ ప్రవీణ్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ , వైస్ ప్రిన్సిపల్ సాయి సుధీర్, నగర కార్పొరేటర్లు కైఫా పద్మ లతా రెడ్డి, విజయలక్ష్మి, హర్ష ఫర్విన్ ,తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు

విశాలాంధ్ర - హొళగుంద : మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం అత్యవసర సాధారణ పంచాయతీ సమావేశం సర్పంచ్ చలువాది రంగమ్మ ఉప సర్పంచ్ మీనాక్షమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో వార్డ్ సభ్యులు మంచి నీటి సమస్య డ్రైనేజీ సీసీ రోడ్డు నిర్మించాలంటూ డిమాండ్ చేశారు .వార్డ్ సభ్యుడు తోక వెంకటేష్ మాట్లాడుతూ డ్రైనేజ్ నిర్మాణానికి అప్పులు తీసుకువచ్చానని సకాలంలో బిల్లులు అందక అప్పులు పాలయ్యానని వెంటనే బిల్లు మంజూరు చేయాలని కోరారు. దాదాపు 80 వేల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నానని ఆరోపించారు. గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది ఏర్పడిందని అందువల్ల స్థానిక ఫిల్టర్ బెడ్ నుండి 10 లక్షల రూపాయలతో కొత్త పైప్ లైన్ నిర్మాణం ఓహెచ్ఆర్ ఎస్ ఆర్ వరకు నిర్మిస్తామని సమాధానం ఇచ్చారు . కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల నుండి కొత్త కాలునికి పైప్ లైన్ ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీరు అందిస్తామని బీసీ కాలనీలోని తాయమ్మ గుడి వద్ద అలాగే పంచాయితీ కార్యాలయం ముందర మంచినీటి తొట్టి నిర్మాణం చేపడతామని అన్నారు .ఆరో వార్డులోని గ్రామ సచివాలయం ముందు మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగునీరు సరఫరా చేస్తామని దిడ్డీ కాలనీ నుండి ఈర్ల కట్ట వరకు కొత్త పైపులైన్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని వెంటనే మంచినీటి సరఫరా చేస్తామని అన్నారు. ఈ అత్యవసర సమావేశంలో వార్డు సభ్యులు అబ్దుల్ రెహమాన్ సుభాన్ తోక వీరేష్ గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ సర్పంచ్ తనయుడు పంప ఉప సర్పంచ్ భర్త దొడ్డ బసప్ప పాల్గొన్నారు

ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా

విశాలాంధ్ర-కోసిగి. మండలంలో ఫ్యాక్షన్ గ్రామాలపై నిఘా ఉంచి , శాంతి భద్రతలను కాపాడుతామని ఎమ్మిగనూరు డిఎస్పి సీతారామయ్య అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ ఏరిషా వలి , ఎస్సై రాజారెడ్డి తో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు సర్కిల్ కు కొత్తగా డిఎస్పీగా రావడం జరిగిందని ఎమ్మిగనూరు పరిధిలో 9 పోలీస్ స్టేషన్లో ఉన్నాయన్నారు. అదేవిధంగా కర్ణాటక బార్డర్ చెక్ పోస్ట్ లను సైతం తనిఖీ చేయడం జరిగిందన్నారు. అక్రమ కర్ణాటక మద్యం మరియు అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచి అరికడతామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.